# పెన్ పవర్

## రాయలసీమ

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।


# సర్ ను సమర్థవంతంగా నిర్వహించాలి ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ





నాయుడుపేట, పెన్ పవర్, జూన్ 22 రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ (సర్ )కార్యక్రమాన్ని అత్యంత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు,కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లే బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ పేర్కొన్నారు.నాయుడుపేట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గ పరిశీలకులు మద్దిపట్ల సూర్యప్రకాశ్ అధ్యక్షతన నిర్వహించిన సర్ నిర్వహణ తోపాటు కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన,ఇంటింటి ప్రచార అవగాహన సమావేశంలో ఎమ్మెల్యే విజయశ్రీ పాల్గొని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్ కార్యక్రమంలో ప్రతి ఓటరును వ్యక్తిగతంగా సంప్రదించి,అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గ పరిశీలకులు మద్దిపట్ల సూర్యప్రకాశ్ మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచే పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి బాధ్యుడు సమన్వయంతో పనిచేసి సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇంటింటి ప్రచారాన్ని ప్రజలతో మమేకమై నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి,సంచి కృష్ణయ్య,పాడి వెంకటసుబ్బయ్య, పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్,అశోక్ కుమార్ రెడ్డి,నానబాల సుబ్బారావు,చైతన్య కృష్ణారెడ్డి,నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,పోట్లపూడి రాజేష్,పలుకూరు ముత్యాలయ్య కాపులూరు చక్రపాణి,బల్లి ముత్యాలయ్య నిత్య కృష్ణారెడ్డి,ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు,గోను బాబు, బూత్ ఇన్చార్జిలు,యూనిట్ ఇన్చార్జిలు,క్లస్టర్ ఇన్చార్జిలు,గ్రామ పార్టీ అధ్యక్షులు,బిఎల్ఓ లు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పసుపు జెండా ఎగరడం ఖాయం -- గణేష్ ధీమా

## ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు హాస్యాస్పదం -- గణేష్ విమర్శ

బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్, అనంతపురం, జూన్ 22: అమరాపురం మండల సింగిల్ విండో అధ్యక్షులు ఎన్. గణేష్ విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకుడు ఈరలక్కప్ప పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అవినీతిని ప్రజల ముందుంచడానికి తాను సిద్ధమని, అదే సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో సాధించిన అభివృద్ధి గురించి కూడా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. గణేష్ వ్యాఖ్యానిస్తూ, మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి ఎప్పటికీ చెక్కుచెదరని కంచుకోటగా నిలుస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పంచాయతీపై పసుపు జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆయన ప్రకారం, ప్రజలు ఇప్పటికే వైసీపీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాల జాబితాను బాగా తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజుపై వైసీపీ నాయకుడు ఈరలక్కప్ప చేసిన ఆరోపణలను గణేష్ హాస్యాస్పదమని అభివర్ణించారు. ఒక ఎమ్మెల్యేపై మాట్లాడేటప్పుడు కనీస విలువలు, సభ్యత, సంస్కారం పాటించకపోవడం తగదని హితవు పలికారు. ఆయన వ్యాఖ్యానిస్తూ, "మీ యజమానులు రాసిచ్చిన స్క్రిప్టును చూసి ఆవేశంగా మాట్లాడితే సరిపోదు. ఆ యజమానుల అక్రమాల చిట్టా మడకశిర ప్రజలందరికీ బాగా తెలుసు" అని ఎద్దేవా చేశారు.ఈరలక్కప్ప తన ఇంచార్జ్ పదవి కాలపరిమితి ముగియడంతో, దాన్ని మళ్లీ రీన్యూవల్ చేయించుకోవడానికి అధినేత జగన్ రెడ్డి




దృష్టిలో పడాలనే ఉద్దేశంతోనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని గణేష్ విమర్శించారు. పదవి రీన్యూవల్ కోసం అసత్య ఆరోపణలు చేస్తే ప్రయోజనం ఉండదని, ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.గణేష్ వ్యాఖ్యలు స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీశాయి. ఒకవైపు వైసీపీపై అవినీతి ఆరోపణలు, మరోవైపు కూటమి అభివృద్ధి ప్రస్తావన --- ఈ రెండు అంశాలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన చర్చాంశాలుగా మారే అవకాశం ఉంది.

# బుచ్చి మున్సిపాలిటీలో గ్రీవెన్స్ డే






బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జూన్ 22. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించినటువంటి గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి . ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మాట్లాడుతూ ఈ గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజల నుంచి రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లకు, స్మశాన వాటిక, సంబంధించిన అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలియజేశారు.. తన దృష్టికి సమస్య వచ్చిన వెంటనే అధికారులను పురమాయించి వీలైనంత త్వరగా పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు... పట్టణంలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తేవాలని నావల్ల కానీ పక్షంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు.... ఈ గ్రీవెన్స్ డే ను ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని చైర్పర్సన్ తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇనమల చినబాబు, వైస్ చైర్మన్ ఎరటపల్లి వెంకట శివ కుమార్ రెడ్డి పాల్గొన్నారు....

# అనుమానిక వ్యక్తులకు గంజాయి టెస్టులు

## గంజాయి టెస్ట్ లో నిర్ధారణ అయిన ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు







నాయుడుపేట, పెన్ పవర్, జూన్ 22 తిరుపతి జిల్లా నాయుడుపేట లోని మేనకూరు సెజ్ లో గంజాయి తనిఖీలను నిర్వహించిన నాయుడుపేట సీఐ వెంకటేశ్వర్లు మరియు వారి సిబ్బంది, నాయుడుపేటలో నీ కొన్ని ప్రాంతాలలో గంజాయి సేవిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు ఈరోజు మేనకూరులోని సెజ్ లో పనిచేస్తున్న 29 మంది వ్యక్తులకు గంజాయి సేవిస్తున్నారా లేదా అన్న పరీక్షలు నిర్వహించడం జరిగిందని వారిలో ఏడు మందికి పాజిటివ్ వచ్చిందని వారిని వెంటనే అదుపులోకి తీసుకొని వారికి గంజాయి ఎక్కడి నుంచి వస్తుందో తెలుసుకొని వాటి మీద వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా నాయుడుపేట సీఐ వెంకటేశ్వర్లు తెలియపరిచారు, నాయుడుపేటలో కొన్ని ప్రాంతాలలో గంజాయి నీ యువకులు సేవించడం జరుగుతుందని ఇప్పటికే నాయుడుబాటలో పలుమార్లు ఈ గంజాయి తనిఖీలు నిర్వహించి పాజిటివ్ వచ్చిన వారిని అదుపులోకి తీసుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించడం జరుగుతుందని మరోసారి గంజాయి పాజిటివ్ వస్తే కఠినమైన చర్యలు తీసుకున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలియపరిచారు, ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ యువకులు ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయికి బానిసలు కాకుండా దానికి దూరంగా ఉండాలని ఈ దుర అలవాట్లను దూరంగా ఉంచితేనే యువత ముందుకు వెళుతుందని ఇలాంటి అలవాట్లకు మన పక్కనున్నవారు లేదా ఇలాంటివి సేవించే వారిని చూసినప్పుడు వాటిపై మక్కువ కలుగుతుందని అందువలన వీటికి దూరంగా ఉండే వ్యక్తులతోనే కలిసి మెలిగేలా యువకులు తెలుసుకోవాలని తల్లిదండ్రులు కూడా వారి పిల్లలు ఎలాంటి ప్రవర్తన ఇంట్లో ప్రవర్తిస్తున్నారు తెలుసుకునే విధంగా ఎప్పుడు వారిని గమనిస్తూ ఉండాలని ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సిఐ వెంకటేశ్వర్లు తెలియపరిచారు.

# విద్యార్థులతో మమేకమైన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు



బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్, అనంతపురం, జూన్ 22: మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు సోమవారం ఒక ప్రత్యేక అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. మడకశిర నుంచి ఆర్.అనంతపురం వెళ్తున్న సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బస్సులో ఆయన చిన్నారులతో కలిసి ప్రయాణించారు. ఒక సామాన్యుడిలా పిల్లల మధ్య కూర్చుని వారితో ఆత్మీయంగా ముచ్చటించడం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. బస్సులో ప్రయాణం సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థుల విద్యాభ్యాసం, వారి లక్ష్యాలు, భవిష్యత్తు ఆశయాలు గురించి అడిగి తెలుసుకున్నారు.చిన్నారుల కళ్లలో కనిపించిన ఉన్నతమైన ఆశయాలు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించాయని ఆయన పేర్కొన్నారు. "పిల్లలే మన దేశ భవిష్యత్తు, వారి ఉత్సాహమే రేపటి నవ భారతానికి మూలం" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేస్తూ, భావి భారత పౌరులైన ఈ చిన్నారులకు అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. విద్యార్థుల కలలు సాకారం కావడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.నాయకుడు స్వయంగా బస్సులో ప్రయాణించి వారిని ఉత్సాహపరచడంతో విద్యార్థులు సైతం ఆనందం వ్యక్తం చేశారు. తమతో కలిసి ప్రయాణించిన ఎమ్మెల్యే స్నేహపూర్వకంగా మాట్లాడటం వారికి మరపురాని అనుభూతిని కలిగించింది.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష




బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్, అనంతపురం, జూన్ 22: మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల ప్రతినిధులు హాజరయ్యారు. ఓటర్ల జాబితా ప్రక్రియను పారదర్శకంగా, తప్పులు లేకుండా, పక్కాగా నిర్వహించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, అందుకే ఓటర్ల జాబితా ఖచ్చితంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సూచనల మేరకు అధికారులు సవరణ ప్రక్రియను వేగవంతం చేసి, గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి అర్హత కలిగిన వ్యక్తి పేరు తప్పకుండా జాబితాలో ఉండేలా చూడాలని, ఎవరూ అన్యాయంగా తొలగించబడకూడదని ఆయన హెచ్చరించారు. అధికారులు ప్రజలకు సులభంగా నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన పత్రాలు సమర్పించడంలో సహాయం అందించాలని సూచించారు.

# కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ని పరామర్శించిన పలువురు నేతలు



పెళ్లకూరు, పెన్ పవర్, జూన్ 22 వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ని పలువురు వైసీపీ నాయకులు పరామర్శించారు.ఇటీవల కలవకూరు ఇసుక రీచ్ నందు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని ప్రశ్నించి నందుకు దానితో పాటు పలు కేసులను అక్రమంగా బనాయించి రిమాండ్ కు తరలించిన విషయం తెలిసిందే.ఈ మేరకు పలు కేసులలో ఆయనకు శుక్రవారం బెయిల్ మంజూరు కావడంతో జైలు నుండి విడుదల అయ్యారు.సమాచారం అందుకున్న ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి,నెల్లూరు జిల్లా జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య,వైసీపీ మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత స్వగ్రామంకి విచ్చేసి ఆయనను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, మండల యువజన విభాగ అధ్యక్షులు సాగి జితేంద్ర నాయుడు, బండి బాలు తదితరులు పాల్గొన్నారు.

# వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా మెయిన్ డ్రైనేజ్ కాలువలు పూడికతీత





కోవూరు పెన్ పవర్ జూన్ 22. 22-06-2026 నార్తు రాజుపాలెం గ్రామంలో హరిజనవాడ ఎడమ సైడ్ ఉన్నటువంటి సైడ్ డ్రైనేజీ కాలువ గత ఎన్నో సంవత్సరాల నుంచి కూడికతీతకు నోచుకోలేదు, తద్వారా గ్రామ ప్రజల ఇబ్బందులను తెలుసుకొని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఇటీవల శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి దృష్టి తీసుకెళ్లడం జరిగింది, వెంటనే స్పందించి తమ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఈరోజు జెసిబి పంపించి పూడిక తీయించడంతో ప్రజల వర్షం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికీ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు విపిఆర్ నేత్ర, విపిఆర్ క్యాన్సర్ టెస్ట్, విపిఆర్ ట్రై సైకిల్ పంపిణీ, రైతులకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా పారుదల కాలంలో తవ్వించడం, వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు చదువు చెప్పించడం,

ఎంతోమంది నిరుపేదలకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేయడం అనేక సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళుతున్న వేమిరెడ్డి దంపతులకు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు అందరంకూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా రెడ్‌క్రాస్ సేవలు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, పెన్ పవర్, జూన్,22, పేదల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని.. ఇలాంటి మంచి కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ.. దాతలతో కలిసి సమకూర్చిన 20 తోపుడుబండ్లను సోమవారం కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ లక్ష్మీశ లబ్ధిదారులకు అందజేశారు. డా. మాధవ్, డా. అపర్ణ, డా. సృజనల కుటుంబం పది బండ్లను సమకూర్చగా జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ డా. జి.సమరం మరో పది బండ్లను సమకూర్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పేదలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పీ--4 కార్యక్రమం కింద తోపుడు బండ్లను సమకూర్చడం ఆనందంగా ఉందని.. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వం ధ్యేయమని.. ఈ బృహత్తర కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. స్వయం ఉపాధి అనేది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాను అందిస్తుందని పేర్కొన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాల ద్వారా అవసరమైన వారికి నిరంతరం అండగా నిలుస్తోందని కలెక్టర్ ప్రశంసించారు. పీ--4 కార్యక్రమం ద్వారా అందించిన తోపుడు బండ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. స్వయం ఉ




పాధి ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందించుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు నిరుపేద కుటుంబాలకు కొత్త ఆశలు, అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ డా. వెలగా జోషి, సెక్రటరీ ఇ.చిట్టిబాబు, సభ్యులు బలరాం తదితరులు పాల్గొన్నారు...

# కులాలను విడగొట్టడం, మతాల మధ్య చిచ్చు పెట్టడం చేసే ఏకైక పార్టీయే ఈ వైస్సార్ పార్టీ గాదె

గుంటూరు, పెన్ పవర్, జూన్, 22, అంబటి రాంబాబు, తోట త్రిమూర్తులు కలసి ఈ సమావేశంలో కలసి ఊడిగం చేయించడానికి వారితో చేరారో చెప్పండి వైసీపీ జగన్ మోహన్ రెడ్డికి మేము ఊడిగం చేయడానికి వైసీపీ లో ఉన్నామని ఒకప్పుడు చెప్పిన మాటలు సంగతి అంబటి, తోట త్రిమూర్తులు మరిచిపోయారా అని గుర్తు చేశారు. సాక్షి మానస పుత్రికలో కాపు కులానికి 39,337కోట్ల రూపాయలు ఖర్చుచేశామని రాయడం పై జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు గతంలో గిద్దలూరు కు చెందిన వెంగయ్య అనే వ్యక్తి రోడ్డు వేయమని మీ నేతను అడిగితే రెండవ రోజే శవం గా మారిన సంగతి గుర్తు లేదా అని ప్రశ్నించారు వైసీపీ కాపు మేధావుల్లారా గతంలో కాపులను చంపితే మీరు ఒక్కళ్ళైనా రోడ్డుమీదకి వచ్చి అడిగే పరిస్థితి ఉందా మీకు ఆలాగే బీసీలు, ఎస్సీలు, మైనారిటీలను చనిపోతే మీలో ఎవరైనా ఒకళ్ళు కాకపోతే ఒక్కలైన మీ నేతను అడిగారా అని ప్రశ్నించారా అని విరుచుకుపడ్డారు కులాలను అడ్డుపెట్టుకొని దౌర్భాగ్యం గా వైసీపీ నేతలు రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని కులాలను విడదీసి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు వై ఎస్ ఆర్ సి పి కాపునేతలు అని ఒక తెగగా మారిపోయారు కాబట్టి రేపటి నుండి రాష్ట్రంలో వున్న కాపులకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు వైసీపీ హయాంలో కాపు కార్పొరేషన్ పెట్టి కాపులకు ఎలాంటి లబ్ది చేకూర్చారో చెప్పే దమ్ముందా అని సవాల్ విసిరారు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కాపులకు ఏమి చేయలేకపోయిందని మీరు మీడియాలలో మాట్లాడటానికి సిగ్గుందా అని అన్నారు... రాష్ట్రంలో జరిగే ప్రతి చిన్న విషయానికి వైసీపీ నేతలు కుక్కలు మాదిరిగా మొరుగుతున్నారు.. ప్రతి విషయంలో పవన్ కళ్యాణ్ గారికి అంటగట్టి తప్పు



చేశాడు అంటూ బురద చల్లటానికి శత విధాలా ప్రయత్నం చేయడం మీకు సిగ్గులేదా? జనసేన ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడకు వెళ్లి ప్రశ్నిస్తున్నాం అని వైసీపీ నేతలకు గుర్తు చేశారు.... జనసేన పార్టీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, మిర్చి యార్డ్ డైరెక్టర్ నక్కల వంశీకృష్ణ, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్,నగర ఉపాధ్యక్షులు కొండూరు కిషోర్, నగర కార్యదర్శి ఫణి శర్మ, యడ్ల వెంకటేశ్వరరావు,తిరుమలశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం సమాజానికిమూలస్తంభం..కేంద్ర చట్ట, న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్

విజయవాడ, పెన్ పవర్, జూన్, 22, న్యాయ సరళతపై కేంద్రం దృష్టి సంస్కరణలతో న్యాయ వ్యవస్థలో సరికొత్త మార్పులు భారతదేశ న్యాయ వ్యవస్థను మరింత వేగవంతంగా, పారదర్శకంగా, ప్రజలకు చేరువగా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక సంస్కరణలు చేపడుతోంది. న్యాయ సరళత'ను లక్ష్యంగా పెట్టుకుని చట్టాల ఆధునికీకరణ, డిజిటల్ సేవల విస్తరణ, కోర్టుల మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. కేంద్ర చట్ట, న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మాట్లాడుతూ, న్యాయం ప్రతి పౌరుడికి సులభంగా, వేగంగా అందుబాటులోకి రావాలని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. టెలి-లా, ఈ-ఫైలింగ్, ఈ-సేవా కేంద్రాల ద్వారా గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా న్యాయ సేవలు అందుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 11.2 మిలియన్లకు పైగా ప్రజలు టెలి-లా సేవల ద్వారా ఉచిత న్యాయ సలహాలు పొందినట్లు వెల్లడించారు. కోర్టుల మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా దేశవ్యాప్తంగా కోర్టు హాళ్ల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. 2014లో 15,818గా ఉన్న కోర్టు హాళ్ల సంఖ్య ప్రస్తుతం 22,712కు చేరిందని పేర్కొన్నారు. అలాగే, ఈ-కోర్ట్స్ ఫేజ్-III ద్వారా కోర్టులను పూర్తిగా డిజిటల్, కాగిత రహిత వ్యవస్థగా మార్చే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. వీడియో కాన్ఫరెన్సింగ్, వర్చువల్ కోర్టులు, ప్రత్యక్ష ప్రసారాల ద్వారా న్యాయ వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారుతోందన్నారు. భాషా సౌలభ్యం కోసం సుప్రీమ్ కోర్ట్ ఆఫ్ ఇండియా తీర్పులను 18 భారతీయ భాషల్లో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. నేషనల్ జ్యూడిషల్ డేటా గ్రిడ్ ద్వారా కోట్లాది కేసుల సమాచారాన్ని ప్రజలు సులభంగా వీక్షించగలుగుతున్నారని వివరించారు. పాత వలస పాలన నాటి చట్టాల స్థానంలో ఆధునిక అవసరాలకు అనుగుణంగా కొత్త క్రిమినల్ జస్టిస్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు తెలిపారు. అనవసరమైన 1725 పాత చట్టాలను రద్దు చేసి, 40 వేలకుపైగా నిబంధనలను సరళీకరించినట్లు



పేర్కొన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేగవంతమైన, పారదర్శకమైన, ప్రజానుకూల న్యాయ వ్యవస్థ నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కేంద్రం స్పష్టం చేసింది.

# జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు హత్యలు చేయలేదా.. రాచకొండ లక్ష్మయ్య

గుంటూరు, పెన్ పవర్, జూన్, 22, గత ప్రభుత్వంలో ఎంతోమంది బడుగు బలహీన వర్గాల చెందిన వారిని ఎన్నో విధాలుగా ఇబ్బందులు పెట్టి అర్చక గురైతే అప్పుడు లేని కులం ఈరోజు ఎలా వచ్చింది మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు అంబటి రాంబాబు దీనికి దీనికి సమాధానం చెప్పాలి బహిరంగ క్షమాపణ చెప్పాలి, దళిత బిడ్డ డాక్టర్ సుధాకర్ గారిని హింసించి చంపించినప్పుడు ఆ తల్లిని ఎందుకు ఓదార్చలేదు జగన్మోహన్ల రెడ్డి.? దళిత డ్రైవర్ సుబ్రమణ్యం డోర్ డెలివరీ చేసినప్పుడు అతని భార్యని ఎందుకు పరామర్శ చేయలేదు జగన్మోహన్ రెడ్డి..? అమర్నాధ్ గౌడ్ బీసీ బిడ్డని పెట్రోల్ పోసి తగలబెట్టినప్పుడు ఆ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి..? దళిత బిడ్డ వరప్రసాద్ కి శిరోమండనం చేసినప్పుడు ఆ కుటుంబాన్ని ఎందుకు అక్కున చేర్చుకోలేదు జగన్మోహన్ రెడ్డి.? బీసీ నాయకుడు తోట చంద్రయ్య పీకకోసి చంపినప్పుడు ఆ కుటుంబాన్ని ఎందుకు ఆదుకోలేదు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.?కర్నూలు జిల్లాలో మీ వైసీపీ పార్టీ నేతలు వల్ల ముస్లిమ్ సద్దాం కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకున్నారు కదా ఎందుకు పరామర్శ చేయలేదు జగన్మోహన్ రెడ్డి..? కడపలో దళిత డాక్టర్ ని చంపినప్పుడు ఎందుకు పరామర్శ చేయలేదు జగన్మోహన్ రెడ్డి..? ఓహో నువ వాళ్ళ గుమ్మం ఎక్కాలి అంటే మర్డర్లు, దోపిడీలు, మానభంగాలు, గంజాయి అమ్మలా..? నీ పరిపాలనలో వందల సంఖ్యలో బీసీ , స్ సి , స్ టి , మైనారిటీ బిడ్డలని బలి తీసుకున్నావ్.. వాళ్లంతా మంచోళ్ళు కాబట్టి ఓదార్పు చెయ్యలేదా..? శవాల మీద పేలాలు ఏరుకునే నువ్వు రాజకీయ నాయకుడివి అవ్వడం తెలుగు ప్రజలు చేసుకున్న ఖర్మ.? జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హెచ్చరించారు..



# నాలుగేళ్ల చిన్నారిని లాక్కెళ్లిన చిరుత.. ప్రాణాలకు తెగించి కాపాడిన తండ్రి!

ఫాదర్స్ డే వేళ, ఓ తండ్రి తన కుమార్తె ప్రాణాలను కాపాడేందుకు అసాధారణ సాహసం చేశాడు. నాలుగేళ్ల చిన్నారిని నోట కరుచుకుని వెళుతున్న చిరుతపులితో ప్రాణాలకు తెగించి పోరాడి, బిడ్డను సురక్షితంగా విడిపించుకున్నాడు. ఆ తర్వాత చీకట్లో ప్రమాదవశాత్తు ఓ బావిలో పడిపోయినప్పటికీ, కుమార్తె నీటిలో మునిగిపోకుండా తన తలపై ఉంచుకుని రక్షించుకున్నాడు. మహారాష్ట్రలోని అహిల్యానగర్ జిల్లాలో మొన్న రాత్రి జరిగిన ఈ ఘటన ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశమైంది. తీవ్రంగా గాయపడిన తండ్రీకూతుళ్లు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అకోలే తాలూకాలోని డోంగర్‌గావ్ గ్రామానికి చెందిన మనోజ్ గుంజాలే (32) వృత్తిరీత్యా రైతు. జూన్ 20న రాత్రి ఎనిమిది గంటల సమయంలో అతని భార్య దీపాలి, నాలుగేళ్ల కుమార్తె అవనిని వీపుపై కూర్చోబెట్టుకుని జొన్న చేను నుంచి ఇంటికి వస్తుండగా, అకస్మాత్తుగా ఓ చిరుతపులి దాడి చేసింది. చిన్నారిని నోట కరుచుకుని చిరుత అడవిలోకి తీసుకెళుతుండగా, దీపాలి పెట్టిన కేకలు విన్న మనోజ్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాడు. చిరుతతో భీకరంగా పోరాడి తన కుమార్తెను ప్రాణాలతో విడిపించుకున్నాడు. తీవ్ర ఆందోళనలో బిడ్డను ఎత్తుకుని చీకట్లో ఇంటికి పరుగులు తీస్తుండగా, పొలంలోని ఒక పాడుబడిన బావిలో తండ్రీకూతుళ్లు ఇద్దరూ ప్రమాదవశాత్తు పడిపోయారు. అప్పటికీ ధైర్యం కోల్పోని మనోజ్, చిన్నారి నీటిలో మునగకుండా తన తలపై నిలబెట్టి కాపాడాడు.

# ప్రజల నుండి అందే అర్జీల పరిష్కారం పట్ల అధికారులు త్వరితగతిన స్పందించాలి నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

గుంటూరు, పెన్ పవర్, జూన్, 22, సోమవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను నేరుగా స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కార పురోగతిపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వస్తామన్నారు. కేవలం కాగితాల మీద లేదా ఆన్‌లైన్ రికార్డుల్లో అర్జీలను పరిష్కరించినట్లు చూపడం సరికాదని, క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారు సంతృప్తి చెందేలా పనులు జరగాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉ




ండాలన్నారు. అర్జీల్లో ఏదైనా సమస్య పరిష్కారానికి సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే, ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి వివరించి, ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ ద్వారా 44 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 11, ఇంజినీరింగ్ విభాగం 17, రెవెన్యూ విభాగం 8, ప్రజారోగ్య విభాగం 4, ఉపా సెల్ విభాగం 2, అకౌంట్స్ విభాగానికి సంబందించి 2 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, , ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, డిసిపి సూరజ్ కుమార్, మేనేజర్ బాలాజీ బాషా పాల్గొన్నారు.

# గూడూరులో రైతులకు కరపత్రాల పంపిణీ

గూడూరు, పెన్ పవర్, జూన్ 22 గూడూరు మండలంలో నిర్వహించిన "అన్నదాత సుఖీభవ" కార్యక్రమంలో పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొని రైతులకు ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి, గూడూరు మండల పార్టీ అధ్యక్షులు గోపి నాగబాబు, మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్.ఏ. బేగ్, గూడూరు హాస్పిటల్ డైరెక్టర్ బేతాళ స్వామి, తోట విష్ణు తదితరులు పాల్గొన్నారు. రైతుల అభ్యున్నతే ప్రభుత్వ



ప్రధాన లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు నీలోఫర్, పూజతో పాటు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, పథకాల వివరాలను అందిస్తూ వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# మజ్జిగ పంపిణీ నీ కొనసాగిస్తున్న పూర్వ విద్యార్థులు

భట్టిప్రోలు, పెన్ పవర్ జూన్, 22: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో 1976-77 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల సౌజన్యంతో భట్టిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలోని అద్దేపల్లి మసీదు సెంటర్లో ఉన్న బస్సు షెల్టర్ వద్ద ఏర్పాటుచేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం సోమవారం నాటికి 40వ రోజుకు చేరిందని చలివేంద్రం నిర్వాహకులు పసుపులేటి శివరామ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు మాస్టరు ప్రారంభించారు. అద్దేపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ ఎండి ఆలీ జ్ఞాపకార్థం కుమారులు ఎండి నజీర్,ఎండి యూసుఫ్ లు మజ్జిగను వితరణ చేశారని శివరాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు శివరామ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాదచారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రైతులకు కరపత్రాలు అందిస్తున్న ఏవో ప్రేమ్ సాగర్



వేమూరు, భట్టిప్రోలు పెన్ పవర్ (జూన్.22) రైతులకు ఏపీఏ,ఐఎంఎస్ విధానం ద్వారా ఎరువుల విక్రయాలు జరుగుతాయని మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ సాగర్ తెలియజేశారు, రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా సోమవారం వేమూరులో రైతులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా రైతులకు ఎరువుల అందించేందుకు ఐఎంఎస్, ఏఐఏ విధానాలను రూపొందించింది అన్నారు, రైతులు తమ పంటలను ఈ క్రాఫ్ట్ నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ఎరువులు అందించే విధంగా చర్యలు తీసుకుంటుందని అందుచేత ప్రతి ఒక్క రైతు పంటలను ఈ క్రాఫ్ట్ నమోదు చేసుకోవాలని తెలియజేశారు, ఈ సందర్భంగా రైతులకు కరపత్రాలు అందించి వివరాలు తెలియజేశారు, సమావేశంలో ఏఈవోలు రైతులు ఉన్నారు.

# పీజీఆర్ఎస్‌ను పరిశీలించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్

విజయవాడ, పెన్ పవర్, జూన్, 22, ప్రజల విశ్వాసమే అధికారుల పనితీరుకు అసలైన ప్రమాణమని.. ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, పారదర్శకత, జవాబుదారీతనం.. అన్నింటికీ కంటే ముఖ్యంగా నాణ్యత, సంతృప్తికర పరిష్కారం ముఖ్యమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి.సాయిప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరుగుతున్న ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని సీఎస్ సాయిప్రసాద్.. సీసీఎల్ఏ జి.జయలక్ష్మితో కలిసి సందర్శించారు. కొంత సమయంపాటు ప్రజల అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై లిఖిత పూర్వకంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ప్రజల నుంచి రెవెన్యూ సేవలతో పాటు వివిధ అంశాలకు సంబంధించి స్వీకరిస్తున్న వినతులు, వాటి ఆన్‌లైన్ నమోదు విధానం, సంబంధిత శాఖలకు పంపిణీ, పరిష్కార చర్యలు, అధికారుల మధ్య సమన్వయం, పర్యవేక్షణ తదితర అంశాలను సీఎస్ పరిశీలించారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై నమ్మకం మరింత పెరుగుతుందన్నారు. జిల్లాస్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ ప్రక్రియ, వాటి నమోదు తీరుతెన్నులు, పరిష్కారానికి అనుసరిస్తున్న విధానం తదితరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత చేరువయ్యేలా స్నేహపూర్వక వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వివరించగా సీఎస్ సాయిప్రసాద్ అభినందించారు. మొత్తం 177 అర్జీలు: జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 177 అర్జీలు వచ్చాయి. రెవెన్యూ 51, పోలీస్ 33, ఎంఏయూడీ 28, పంచాయతీరాజ్



22, ఏపీఎస్ డబ్ల్యూఆర్ఐఇఎస్ 6, డిఆర్డిఏ 4, విద్య 4, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 4, ఏపీసిపిడిసిఎల్3,గనులు3,ఏపీఎస్ఆర్టీసీ2,వైద్య2అర్జీలువచ్చాయి. వ్యవసాయం, బ్యాంకింగ్ సేవలు తదితర విభాగాల నుంచి ఒక్కో అర్జీ వచ్చాయి. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్ఎస్.ఇలక్కియ,డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..

# ఈ నెల 24న విజయవాడలో మెగా జాబ్ డ్రైవ్
## జిల్లా నైపుణ్యాబివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు

విజయవాడ, పెన్ పవర్, జూన్, 22, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన విజయవాడలో ప్రత్యేక ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ?ప్రముఖ అంతర్జాతీయ సంస్థ యమ్.ఆర్.ఎఫ్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ఈ డ్రైవ్ ద్వారా భర్తీ చేయనున్నారన్నారు. ఈనెల24వ తేదీ (బుధవారం) ఉదయం 09:30 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయం ప్రభుత్వ ఐ.టి.ఐ కాలేజీ ప్రాంగణం, రమేష్ హాస్పిటల్స్ రోడ్, విజయవాడ వద్ద హాజరు కావాలని కోరారు. నాప్స్ ట్రైనీ మరియు ప్రొడక్షన్ అసోసియేట్ ఉద్యోగాలను భర్తీ చేయనున్నామని,

10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బి .టెక్ మరియు పి.జి పూర్తి చేసిన వారు అర్హులు అన్నారు. 18 సంవత్సరాల నుండి 35 ఏళ్ల లోపు యువతీ యువకులు అర్హులన్నారు.



Andhra Pradesh State Skill Development Corporation
Department of Skills Development & Training
Govt. of Andhra Pradesh

Skill AP APSSDC

Company Specific Drive in NTR DISTRICT

Date: 24-JUNE-2026 ; Time: 09:30 AM ; Venue: District Employment Exchange Office, Government ITI College, Ramesh Hospitals Road, VIJAYAWADA – NTR Dist.

| S.No | Company Name | Job Role | Qualification | Work Location | Vacancies | Gender | Age Criteria |
|---|---|---|---|---|---|---|---|
| 1 | MRF | NAPS Trainee, Production Associate | SSC, Inter, ITI, Diploma, Degree, B.Tech & PG | Medak Plant, Sangareddy District, Telangana | 300 | Male, Female | 18 To 35 Years |

Salary Details: Rs. 18,000/- to Rs. 40,000/- per month + Subsidized Food & Transportation during working hours + Yearly Bonus (Rs. 7,000/-) + Shift Allowances + Attendance Bonus + OT Incentive (Rs. 1,000/- for 8 hours OT per day) + Other Applicable Benefits.

Registration Link & QR Code: https://naipunyam.ap.gov.in/user-registration

Contact: 6281428641

నెలకు రూ. 18,000/– నుండి రూ. 40,000/– వరకు (అర్హతను బట్టి). వేతనం ఉంటుందని అన్నారు.

ఈఎస్ఐ పి.ఎఫ్ గ్రాట్యుటీ, అటెండన్స్ బోనస్ తో పాటు సబ్సిడీ భోజనం మరియు రవాణా సౌకర్యం కల్పించబడుతుందన్నారు.

ఎంపికైన వారు ?ఎం ర్ ఫ్ , మెదక్ ప్లాంట్, సంగారెడ్డి జిల్లాలో ఉద్యోగం చేయవలసి ఉంటుందన్నారు.

ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration వెబ్‌సైట్ నందు తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం 62814 28641 నంబరును సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్ శ్రీనివాసరావు ఆ ప్రకటనలో కోరారు.

# ఈ నెల 28వ తేదీన "పోలియో ఆదివారం

విజయవాడ, పెన్ పవర్, జూన్, 22, పుట్టినది మొదలు 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ, ఈ ఆదివారం,28-06-2026, తేదీన ప్రతి పిల్లవానికి "రెండు పోలియో చుక్కలు "వేస్తారని, తరువాత సోమవారం, మంగళవారం వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి, ఈ ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోలేని వారి అందరికీ తప్పనిసరిగా" రెండు చుక్కలు" వేస్తారని, ఈ సందర్భంగా పోలియోపై నిరంతంగా విజయం సాధించాలని, ఇందు కొరకు మన జిల్లా యందు 2,48,900, మంది పిల్లలను లక్ష్యంగా చేసుకుని,1008 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సోమవారం మంగళవారాలలో, వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఆశాలు, జిల్లా మొత్తం మీద 6,71,409, గృహాలను సందర్శించి, ఏ ఒక్క పిల్లవాడు మిగిలిపోకుండా చుక్కలు వేసి ఇంటింటికి మార్కింగ్ చేస్తారని, ఇదే క్రమంలో రైల్వేస్టేషన్లోనూ, బస్టాండ్ లోనూ,35 ట్రాన్సిట్ పాయింట్లను గుర్తించి కవర్ చేస్తారని ఇందు కొరకు 34 మొబైల్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం ఈ మూడు రోజులు నిరాకంగా జరుగుట కొరకు 4274 మంది వ్యాక్సినేటర్లను,104 మంది రూట్ సూపర్వైజర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ, పట్టణ ప్రాంతాలలో 47 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో నిర్వహిస్తారని తెలియపరిచారు. ఇందు కొరకు అన్ని శాఖల సమన్వయంతో, ఈ కార్యక్రమం ఎన్టీఆర్ జిల్లాలో విజయవంతంగా జరుగుటకు జిల్లా కలెక్టర్ వారు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. ఈ



కార్యక్రమమునకు, జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఇందుమతి దేవి, జిల్లా ఇమేజెస్ ఆఫీసర్ డాక్టర్ ఎం శరత్ బాబు, జిల్లా మలేరియా అధికారి రాజు నాయక్, డాక్టర్ సుమన్ డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు

వేమూరు(భట్టిప్రోలు) పెన్ పవర్.(జూన్, 22:) వేమూరు మండలంలోని వెల్లబాడు గ్రామానికి చెందిన వెల్లబాటి మాణిక్యారావు కుమారుని వివాహ వేడుక వారి స్వగృహంలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి హాజరైన మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు నూతన వధూవరులను ఆశీర్వదించి,వారి దాంపత్య జీవితం ఆనందమయం, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఒయాసిస్ ఆధ్వర్యంలో విద్యార్థినికి ఆర్థిక చేయుత

చిలకలూరిపేట, పెన్ పవర్, జూన్ 22 : చిలకలూరిపేట : ఓయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పద్మనాభుని అనంతలక్ష్మి భర్త పద్మనాభుని ప్రసాద్ జయంతి సందర్భంగా శ్రీ నిఖిల పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న భాను శ్రీ విద్యార్థినికి ఫీజు నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ విద్యార్థినికి గత సంవత్సరం కూడా 18000 రూ ఫీజును పద్మనాభుని అనంత లక్ష్మి, కరణం విజయలక్ష్మి, మారెళ్ళ ఇందిర ఆర్థిక సహాయం చేశారని సంస్థ వ్యస్థాపక అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ తెలిపారు. సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తులు పేద వారి చదువుకు ఆర్థిక సహాయం చేయటం చాలా గొప్ప విషయమని జయమ్మ అన్నారు.




# కారంపూడి లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

## యోగా చేయండి మానసిక ఒత్తిడి నుంచి విముక్తి పొందండి
## భారత సనాతన ధర్మంలో యోగా ఒక భాగం
## సీనియర్ గురువులు యోగసాధకులు పర్యవేక్షణ లో యోగ డే





పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల జూన్ 22 :పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని స్థానికబ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు అంతర్జాతీయ యోగ డే గురువులు యోగ సాధకులు వెచ్చయోగి, వంశీ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యోగవాసనాలతో అందరినీ ఆకర్షించారు,అనంతరం పలువురు మాట్లాడుతూ,యోగ అనేది కేవలం వ్యాయామం కాదు... అది శరీరం, మనసు, ఆత్మను ఒకే తాటిపై నడిపించే జీవన విధానం. ప్రతిరోజూ కొన్ని నిమిషాలు యోగ సాధన చేస్తే శారీరక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతాయి. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మనమందరం ఆరోగ్యకరమైన జీవితానికి తొలి అడుగు వేయుదాం. "యోగం చేయండి... మానసిక ఒత్తిడి నుంచి విముక్తి పొందండి .యోగ అలవాటు చేసుకోండి... ఆరోగ్యంగా ఆనందంగా జీవించండి." అంటూ నినాదాలతో స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజానీకంతో పాటు గ్రామ ప్రజలు పెద్దలు మహిళలు యోగ సాధకులు. నాయకుల అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.....




# ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో కంచర్ల శ్రీనివాసరావు సేవలను కొనియాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 22 : చిలకలూరిపేట: పేట పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ప్రత్తిపాటి ఫౌండేషన్ కన్వీనర్ కంచర్ల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, కంచర్ల శ్రీనివాసరావు సేవలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గత 30 సంవత్సరాలుగా తన వెంట ఉంటూ పార్టీ బలోపేతానికి, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు విశేష కృషి చేస్తున్న నాయకుడు కంచర్ల శ్రీనివాసరావు అని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ కన్వీనర్‌గా నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణలో చురుకుగా వ్యవహరిస్తూ, కార్యకర్తలకు అండగా నిలుస్తూ, ప్రజలకు సేవలందించడంలో కంచర్ల శ్రీనివాసరావు ఎల్లప్పుడూ ముందుంటారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న అంకితభావం, క్రమశిక్షణ, సేవా దృక్పథం అభినందనీయమని ముఖ్యమంత్రి సమక్షంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ అభివృద్ధి మరియు ప్రజా సేవలో





మరింత చురుకుగా పనిచేస్తానని తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 7 గురు ముద్దాయిలకు రూ 70000లు జరిమానా : ఎస్ ఐ అమీర్

భట్టిప్రోలు, పెన్ పవర్ జూన్,22: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఏడుగురు ముద్దాయిలకు ఒక్కొక్కరికి రూ.10,000 లు జరిమానా విధించడం జరిగిందని భట్టిప్రోలు ఎస్ ఐ కే అమీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపిన వారిని గుర్తించి అదుపులోనికి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి, పట్టుబడిన 7 గురు ముద్దాయిలను రేపల్లె అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరు పరచగా,సోమవారం ఒక్కొక్కరికి రూ.10, 000ల చొప్పున జరిమానా విధించబడింది. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, రేపల్లె డీఎస్పీ అజీజ్ మరియు సీఐ నఫీజ్ బాషా గారి ఆధ్వర్యంలో భట్టిప్రోలు ఎస్ఐ కె. అమీర్ మరియు వారి పోలీస్ సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండాలని,లేని పక్షంలో కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడునని ఎస్ ఐ అమీర్ హెచ్చరించారు.



# తిరుపతిలో జాతీయ శాసనాల మ్యూజియం..
## భూమి కేటాయించేందుకు టీటీడీ అంగీకారం

పెన్ పవర్,జూన్ 22 తిరుపతిలో జాతీయ శాసనాల మ్యూజియం (National Museum of Epigraphy) ఏర్పాటుకు మార్గం సుగమమైంది. కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఈ ప్రతిష్ఠాత్మక మ్యూజియం కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సూత్రప్రాయంగా అంగీకరించింది. ఇటీవల టీటీడీ ఈవో ఎం. రవిచంద్ర, ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, కార్యదర్శి వివేక్, భారత పురావస్తు సర్వే (ఏఎస్ఐ) డైరెక్టర్ జనరల్ యదువీర్ సింగ్‌ల మధ్య జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. భారతదేశపు వేల సంవత్సరాల శాసన వారసత్వాన్ని పరిరక్షించేందుకు, పరిశోధనలకు ఒక ప్రధాన కేంద్రంగా ఈ మ్యూజియంను తీర్చిదిద్దనున్నట్లు ఏఎస్ఐ డైరెక్టర్ (ఎపిగ్రఫీ) కె. మునిరత్నం రెడ్డి తెలిపారు.

# గొల్లపల్లి ప్రసాద్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన బండారు సంజీవ్



మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు చిన్న కుమారుడు గొల్లపల్లి ప్రసాద్ ఆకస్మిక మృతి అత్యంత విషాదకరం. ఈ మేరకు రావులపాలెంలోని వారి నివాసానికి వెళ్లిన కొత్తపేట నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు బండారు సంజీవ్.. సూర్యారావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ తీరని లోటును తట్టుకునే శక్తిని, మనోధైర్యాన్ని ఆ భగవంతుడు వారి కుటుంబానికి ప్రసాదించాలని, ప్రసాద్ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన మనస్ఫూర్తిగా ప్రార్థించారు.

# 'సహజ' చేపలకు రెక్కలు!

## సామాన్యుడికి అందని 'సోమశిల' చేప!
## సోమశిల చేపలపై దళారుల దందా!
## కష్టమొకరిది.. ఫలితం మరొకరిది!
## చర్యలు తీసుకోని అధికారులు!




నెల్లూరు పెన్ పవర్,జూన్ 22 నెల్లూరు జిల్లాకే తలమానికమైన సోమశిల జలాశయం.. మత్స్య సంపదకు పెట్టింది పేరు. ఇక్కడి తీపి నీటి బ్యాక్‌వాటర్స్‌లో సహజ సిద్ధంగా పెరిగే చేపలకు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడులోనూ ఎంతో డిమాండ్ ఉంది. అయితే, ఈ 'సోమశిల బ్రాండ్' ఇప్పుడు సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందకుండా పోతుంది. జలాశయం పరిసరాల్లో లభించే నాణ్యమైన చేపలను కొందరు వ్యాపారులు, దళారులు సిండికేట్‌గా మారి కృత్రిమ కొరత సృష్టిస్తూ.. సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నారు. సోమశిల జలాశయంలో రాత్రింబవళ్లు ప్రాణాలకు తెగించి వేటాడే స్థానిక మత్స్యకారులకు దక్కుతున్న లాభం గోరంత అయితే, గట్టున కూర్చునే దళారుల సొమ్ము కొండంత అవుతోంది. మత్స్యకారుల నుంచి నామమాత్రపు ధరలకే ఎర్రగెండి, బొచ్చె, మోసు వంటి చేపలను దళారులు కొనుగోలు చేస్తూ.. వాటిని జలాశయం పరిసర ప్రాంతాల్లోని స్టాళ్లలోనూ, నెల్లూరు నగర మార్కెట్లలోనూ ఏకంగా ?200 నుండి ?300 వరకు విక్రయిస్తూ భారీ దోపిడీకి పాల్పడుతున్నారు. దింతో సామాన్యుడు కనీసం చేపను తాకలేని పరిస్థితి నెలకొంది. స్థానికులతో పాటు, సుదూర ప్రాంతాల నుండి సోమశిల డ్యామ్ సందర్శనకు వచ్చే పర్యాటకులు ఇక్కడ చేపల ధరలు చూసి గుండె గుభేల్‌మంటున్నారు. మార్కెట్లలో ఇంత బహిరంగ దోపిడీ జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ధరల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే దళారులు సిండికేట్‌గా మారి ధరలను శాసిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ధరను నిర్ణయించి సామాన్యుడికి చేప చిక్కే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# శాంభవి సహిత స్వయం భూలింగేశ్వర స్వామి కి పూజలు



నెల్లూరు రూరల్ (విడవలూరు) పెన్ పవర్,జూన్ 22 జూన్ 22 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం అన్నారెడ్డి పాలెం వెలగాలమ్మ గుంట మధ్య ఉన్నశ్రీశాంభవి సహిత స్వయంభూలింగేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించారు స్వామికి తైలాభిషేకం పాలాభిషేకం అభిషేకములు మరియు కార్యక్రమం నిర్వహించడం జరిగింది పూల అలంకరిం చడంలో స్వామికి భక్తులు దర్శించుకుని వాళ్ళు మొక్కులు తీర్చుకున్నారు అనంతరం భక్తులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో విడవలూరు మండలం అన్నారెడ్డి పాలెం గ్రామానికి చెందిన శేషబోయిన సురేష్ – లక్ష్మి అశ్వని సర్ధాక్ నందన్ జ్ఞాన సంహితమరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నందిగామలో యోగాంధ్ర కార్యక్రమం



ఎటపాక పెన్ పవర్,జూన్ 22 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎటపాక మండలం నందిగామ గ్రామంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు పునుగుపాటి స్రవంతి పాల్గొని యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు వివిధ యోగాసనాలు, ప్రాణాయామాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ పీఈటీ అనిల్, సచివాలయ సిబ్బంది సుకన్య, భవాని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలు చేయడం తగదు -- ఆత్మకూరు రామకోటయ్య




కావలి, పెన్ పవర్,జూన్ 22 లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దళాధిపతి విజయకుమార్ రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలు, నిరుద్యోగ యువతకు జరుగుతున్న అన్యాయాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సమాధానం చెప్పే సత్తా లేక కూటమి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆత్మకూరు రామకోటయ్య ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. నిరుద్యోగ సమస్యలు, ప్రజా సంక్షేమ అంశాలపై సమాధానం చెప్పకుండా దారి మళ్లించే రాజకీయాలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజల పక్షాన, ప్రజా సంక్షేమం కోసం లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తుందని ఆత్మకూరు రామకోటయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాటంగారి బాబు, నాగార్జున నాయుడు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# శ్రీ నూకాలమ్మ అమ్మ వారి ఆలయంలో శ్రీ నర్మదా అమృత బాణలింగేశ్వర స్వామి వారికి పంచామృతాభిషేకలు మరియు ది.29.6.26 సోమవారం 89వ చండీ హోమం.



జంగారెడ్డిగూడెం,పెన్ పవర్,జూన్ 22 ఏలూరుజిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలోని శ్రీ నూకాలమ్మ ఆలయంలో గల శ్రీ నర్మదా అమృత బాణలింగేశ్వర స్వామి పంచలోహ ఉత్సవలింగానికి సోమవారం సందర్భంగా పంచామృత అభిషేకాలు అర్చక స్వాములు కాళ్లకూరి శంకర్ మహేష్ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చిటికెన రాంబాబు మాట్లాడుతూ, ది .29.6.26 అనగా సోమవారం సాయంత్రం నాలుగు గంటల నుండీ లోకకళ్యాణార్థం 89వ చండీ హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ చండీ హోమం లో పాల్గొనదలచిన భక్తులు ఆలయ కమిటీ వారిని సంప్రదించి, పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. వెండి చీర తయారీ పూర్తికి దాతలు వెండి రూపంలో ధన రూపంలో మరియు వెండి వస్తువుల రూపంలోఇచ్చి సహకరించప్రార్థన. అమ్మ వారి వస్త్రాలంకరణ,పుష్పాలంకరణ, ప్రసాద వితరణ మరియు ఆలయ అభివృద్ధికి దాతలు భక్తులు సహకరించ ప్రార్థన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిట్లూరి వెంకటేశ్వరావు, సతీష్, బాబు మైరెడ్డి జగదీష్ మరియు శ్రీ నూకాంబిక సేవా బృందం సభ్యులు తదితర సేవా సంఘాల సభ్యులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారని, ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు తెలియజేశారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన, పార దర్శకంగా పరిష్కరించడమే మా లక్ష్యం గా ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ పబ్లిక్ గ్రీవెన్స్ ను నిర్వహించినారు.




ఏలూరు,పెన్ పవర్,జూన్ 22 ఏలూరుజిల్లా సోమవారం అనగా 22..06.2026 వ తేదీ ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లోని కాన్ఫరెన్స్ మంది రంలో ప్రజల సమస్య ల పరిష్కార వేదిక కార్యక్రమం అత్యంత పారదర్శకంగా నిర్వ హించిన జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్, ఏఆర్ అదనపు ఎస్పీ జి. ముని రాజా తో కలిసి జిల్లా నలు మూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి నేరుగా అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం పూర్తి స్థాయిలో సాంకే తికతను జోడించి, పేపర్ లెస్ పద్ధతి లో పారదర్శక మైన ఆన్ లైన్ విధానంలో నిర్వహించినారు. ఈ రోజు జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమానికి ప్రజల నుండి 73 ఫిర్యాదులు అందాయి. వీటిలో ప్రధానంగా భూ వివా దాలు కుటుంబ తగాదాలు ఆర్థిక మోసాలు ఎస్పీ ప్రతి ఒక్క ఫిర్యాదు దారుడితో స్వయంగా మాట్లాడి, వారి సమస్య లను ఓపికగా విన్నారు. సదరు ఫిర్యా దులపై చట్టప్రకారం తక్షణమే నిష్పక్ష పాతంగా విచారణ చేపట్టి, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని, విచారణ నివేదికలను సకాలంలో సమర్పించాలని సంబం ధిత పోలీస్ అధికారు లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ప్రజల కోసం ప్రత్యేక వెసులుబాట్లు ఎస్పీ సూచనలు దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు తమ సమస్యల కోసం జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి డబ్బు, సమయం వృథా చేసుకోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ పలు కీలక వెసులుబాట్లను మరియు ప్రత్యా మ్నాయ మార్గాలను వివరించారు. సమీప కార్యా లయాల్లో ఫిర్యాదు ప్రజలు తమ సమస్య లపై నేరుగా తమ సమీపంలోని సబ్-డివిజన్ లేదా సర్కిల్ కార్యాల యాల్లో ఫిర్యాదు చేయవచ్చు. ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు ఇంటర్నెట్ సదుపాయం ఉన్నవారు నేరుగా ఎవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా తమ ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. టోల్-ఫ్రీ నెంబర్ ప్రజలు తాము చేసిన ఫిర్యా దుల స్థితిగతులను , పురోగతిని సులభంగా తెలుసుకోవడానికి 1100 టోల్-ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్ల ప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, బాధితు లకు త్వరితగతిన న్యాయం జరిగేలా పారదర్శకమైన సేవలు అందిస్తామని ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా శ్రీ సత్య సాయి సంఘం వారు ఫిర్యాదుల పరిష్కార వేదిక హాజరైనటువంటి ఫిర్యాదు దారులకు భోజన సదు పాయాలను కల్పించినారు.

# వెలిగండ్ల దాడి ఘటన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

- కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న అడ్వకేట్ మంజుశ్రీ, తల్లిదండ్రులను కలిసిన..ఎమ్మెల్యే
- సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్న..ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి
- స్థల వివాదంలో మూకుమ్మడి దాడి జరిగిందని బాధితుల ఆవేదన
- బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే.. పరామర్శలో పాల్గొన్న కావలి అడ్వకేట్లు




నెల్లూరు పెన్ పవర్,జూన్ 22 నెల్లూరు జిల్లా, కొండాపురం మండలం వెలిగండ్ల గ్రామంలో జరిగిన దాడి ఘటనలో గాయపడిన అడ్వకేట్ మంజుశ్రీతో పాటు ఆమె తల్లిదండ్రులు వరలక్ష్మి, కోటేశ్వరరావులను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పరామర్శించారు.గాయాల కారణంగా కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే స్వయంగా ఆస్పత్రికి వెళ్లి కలిశారు.

ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఘటనకు సంబంధించిన వివరాలను బాధితుల నుంచి తెలుసుకున్నారు.స్థల వివాదం నేపథ్యంలో కొందరు వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేసినట్లు బాధితులు ఎమ్మెల్యేకు వివరించారు. దాడి కారణంగా తాము తీవ్రంగా గాయపడ్డామని, తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు.బాధితుల వేదనను విన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, వారికి ధైర్యం చెబుతూ అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

అలాగే ఘటనపై సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు.. ఈ పరామర్శ కార్యక్రమంలో కావలి పట్టణానికి చెందిన పలువురు అడ్వకేట్లు, ఎమ్మెల్యేతో కలిసి పాల్గొని బాధితులకు సంఘీభావం తెలిపారు

# వైకుంటపురం అభివృద్ధికి శ్రీకారం చుట్టిన..ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

## రూ.48 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ, కల్వర్టు పనులకు శ్రీకారం
## వైకుంటపురం 38వ వార్డులో అనపగుంట ముంపు ప్రాంతాలను అధికారులు, పార్టీ నాయకులతో కలిసి పరిశీలన ఎమ్మెల్యే..
## ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే
## వైకుంటపురాన్ని సుందర ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి




నెల్లూరు పెన్ పవర్,జూన్ 22 కావలి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సోమవారం కావలి పట్టణంలోని వైకుంటపురం 38వ వార్డులో ఉన్న అనపగుంట ముంపు ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, సంబంధిత అధికారులు, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా రూ.48 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం,అనపగుంట కల్వర్టు త్వరలో ప్రారంభించబోయే పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వైకుంటపురం ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ముంపు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారి ఆశీస్సులతో కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని,

ముఖ్యంగా వైకుంటపురం ప్రాంతాన్ని సుందరంగా, ప్రజలకు అనుకూలంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు.అనంతరం స్థానిక ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

## ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి-జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి
## పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలు 307




ఏలూరు, పెన్ పవర్,జూన్ 22 ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అందిన అర్జీలను నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ హాలులో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు జాయింట్ కలెక్టర్ యు.జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ ఎల్. దేవకీదేవి, ఏలూరు ఆర్డిఓ కె. లక్ష్మీప్రసన్న, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి లు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో అందిన ప్రతీ అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలన్నారు. ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా నాణ్యమైన పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో 307 అర్జీలు అందాయన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ప్రజల నుండి అందిన అర్జీలకు సంబంధించి సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అందిన అర్జీలలో కొన్ని.. కామవరపుకోట మండలం రావికంపాడు గ్రామానికి చెందిన సిహెచ్. మార్తమ్మ తమ పొలములోనికి ఉన్న దారిని సరిహద్దు రైతు రైతు ఆక్రమించుకుని దారిలేకుండా చేశారని, తమకు న్యాయం చేయాలనీ కోరారు. ఏలూరు కు చెందిన ఎం. లక్ష్మి తనకు అన్నదాతా సుఖీభవ పథకం మంజూరు చేయాలనీ కోరారు. చింతలపూడి మండలం పనుపెడ కు చెందిన పింగుల యేసేబు తన దరఖాస్తులో తన పొలంలో కొంతభాగాన్ని సరిహద్దు రైతు ఆక్రమించాడని తనకు న్యాయం చేయాలనీ కోరారు. లింగపాలెం మండలం యడవల్లికి చెందిన కూచిపూడి కుమారి తన దరఖాస్తులో తన ఇంటిస్థలంను సరిహద్దుదారుడు ఆక్రమించాడని తనకు న్యాయం చేయాలనీ కోరారు. టి.నర్సాపురం మండలం బంధముచెర్ల కు చెందిన అనుమోలు నరసింహారావు తన దరఖాస్తులో తన భూమిలోనికి వెళ్లే దారిని సరిహద్దు దారులు ఆక్రమించారని తనకు న్యాయం చేయాలనీ కోరారు. పెదవేగి మండలం రామసింగవరం నకు చెందిన కొలికిపము గంగమ్మ తన దరఖాస్తులో తనకు 6 సెంట్ల స్థలంలో చర్చి కలదని, ఆ స్థలం కొలతవేసి పట్టా మంజూరు చేయవలసిందిగా కోరారు. ముసునూరు మండలం రమణక్కపేటకు చెందిన షేక్ శ్రావణి తనకు ట్రాన్సజెండర్ పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరారు. సదరు దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. కార్యకమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ ఎన్.వి. నాంచారయ్య, కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.